# దుబ్బాకపై వివక్ష చూపుతున్న అదృశ్య శక్తులు

## శాసనసభ్యులు మాధవ నేని రఘునందన్ రావు

దుబ్బాక( వాయిస్ టుడే) న్యూస్ జూలై 15, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలానికి రావలసిన డబ్బులు మరియు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు సిద్దిపేటలో విపంచి, గజ్వేల్ లో మహంతి ఆడిటోరియం ఎట్లా పూర్తి చేశారన్నారు దుబ్బాకలో ఎందుకు చేయడం లేదన్నారు, టియుఎఫ్ఐడిసి, నిధులు వచ్చి 16 నెలలు గడచిన ఎలాంటి టౌన్ అభివృద్ధి చేస్తలేరు, చేయనిస్తలేరు అన్నారు అన్ని నియోజకవర్గంలో ఐటీసీ భవనాలు పూర్తి అయిన దుబ్బాకలో ఇంకా కాలేదు ప్రతిపక్షాలు ఉన్నచోట ఒక న్యాయం పాలకపక్షం ఉన్నచోట ఒక న్యాయం దురదృష్టకరం అన్నారు దుబ్బాకలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కావాలని 2021లో టెండర్ అయితే ఇంతవరకు శిలాఫలకం వేస్తలేరు వెయ్యని ఇస్తలేరు అన్నారు, దుబ్బాక అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేయకుండా ఎవరు అడ్డుకుంటున్నారు %దీ=హా% నాయకులు సమాధానం చెప్పాలన్నారు స్మశానవాటికలకు మూడు కోట్లు ఖర్చు చేశారు కానీ దుబ్బాకలో ఒక్క లైబ్రరీకి రెండు కోట్లు పెట్టలేకపోతున్నామన్నారు, టీయు ఎఫ్ ఐ డి సి 20 కోట్ల నిధులలో కుల సంఘాల భవనాలు, స్మశానవాటికలకే ఖర్చు పెట్టడం బాధాకరం అన్నారు, దుబ్బాక నియోజకవర్గం కి రావలసిన నిధులు పెండింగ్ భవనాలు అభివృద్ధి కోసం 50 కోట్లు మంజూరు చేయాలని మంత్రులు హరీష్ రావు కేటీఆర్ కు లేఖ అందజేయనున్నట్లు తెలిపారు. దుబ్బాక మీద ప్రేమ ఉంటే ఉప ఎన్నికల ప్రచారంలో హరీష్ రావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు అంబటి బాలేష్ గౌడ్. కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, మచ్చ శ్రీనివాస్, వంశీ, సుభాష్ రెడ్డి, వెంకట్ గౌడ్, సుంకోజు ప్రవీణ్ కుమార్, తొగుట రవీందర్, రమేష్, రెడ్డి భాస్కర్, మరాటి బాబు, పాల్గొన్నారు.



## రెండవ టీఎంసీ కాలువ రైతులకు చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 15, సిద్దిపేట జిల్లా తొగుట మండల మందికి మేలు చేయడం కోసం పంట పొలాలను త్యాగం చేసిన మీ త్యాగాలు మరువలేమని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు 2 వ టి ఎం సి కాలువ మూలంగా భూమిని కోల్పోతున్న మండలంలోని బండారుపల్లి, ఘనపూర్, రైతులకు సిద్దిపేట కలెక్టర్ లో శనివారం కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తో కలసి రూ ,5 లక్షల పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో స్వయం సమృద్ధి సాధించడం జరిగిందన్నారు. కరువు కాలంలో సాగునీళ్లు అందిస్తున్న కాలేశ్వరం ప్రాజెక్టుల మీద ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమేష్ నట్లే అవుతుందన్నారు. తెలంగాణ మీద కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదన్నారు, కేంద్రం నుండి తెలంగాణకు నిధులు తీసుకు రావడంలో ఇక్కడి బిజెపి ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారన్నారు వీరికి గతంలోనే 2013 చట్టం ప్రకారం ఎకరాకు రూ ఎనంది లక్షల చొప్పున ప్రభుత్వం అందించడం జరిగిందని పేర్కొన్నారు.

## మేయర్ సామల బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

బోడుప్పల్, జులై 15( వాయిస్ టుడే ): బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయం యందు ప్రత్యేక సాధారణ సర్వ సభ్య సమావేశం మేయర్ సామల బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పారిశుద్ధ్య కార్మికులకు 1000 వేతనం పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు అమలు చేసే అంశం మరియు కుక్కల బెడద నుండి రక్షణ కల్పించుటకు వాక్సినేషన్ కొరకు 16,50,000/- కేటాయించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023-24 కొరకు 10 లక్షలు కేటాయించారు. పారిశుద్ధ్య విభాగంలో అవసరమైన సామాగ్రి కొరకు 35 లక్షలు కేటాయించారు. ప్రతి డివిజన్ అభివృద్ధి కొరకు 20 లక్షల చొప్పున కేటాయించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మరమ్మత్తుల గురించి 10 లక్షలు, రా చెరువు వద్ద చట్ పూజ నిర్వహించుటకు 30 లక్షలు మరియు మరో 10 కొత్త క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు 50 లక్షలు నిధులు కేటాయించారు. %యూ్రాణజూ% వారికి 50 లక్షలు చెల్లింపులు మరియు %ఎవీబొూదీ% వారికి నీటి సరఫరా మరియు లీకేజి నిర్వహణ కొరకు 135 లక్షలు కేటాయించారు.2 కోట్ల ప్రభుత్వ నిధులతో దోబీ ఘాట్ నిర్మాణం కొరకు కౌన్సిల్ అనుమతి కొరకు ముందు ఉంచారు. రాబోయే బోనాల పండుగకు ఆలయాల అలంకరణకు 8 లక్షలు కేటాయించారు.15వ డివిజన్ యందు కార్మికశాఖామంత్రివర్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం లక్ష్మారెడ్డి కాలనీ యందు 24.50 లక్షలతో డ్రైనేజి కొరకు నిధులు కేటాయించారు. మరికొన్ని ఇతర అంశాలను కౌన్సిల్ ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ , కమీషనర్ %+%. వేణు గోపాల రెడ్డి , కార్పొరేటర్లు, బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, (బి ఆర్ ఎస్ ) సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఉచితంగా స్కూల్ పిల్లలకు బస్ పాస్‌లు అందించిన కార్పొరేటర్ బోడిగే స్వాతి కృష్ణ గౌడ్



పిర్జాదిగూడ, జులై 15(వాయిస్ టుడే ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపురం 5వ డివిజన్ లోని జిల్లా ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఈరోజు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొని 85మంది విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్ తన సొంత ఖర్చుతో చేయించి పిల్లలకు అందించిన స్థానిక కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్, ఇందుకు గాను స్కూల్ టీచర్స్ మరియు స్కూల్ పిల్లలు కార్పొరేటర్ కి ధన్యవాదలు తెలియజేశారు.

## భూదాన్ భూముల్లో ఉద్రిక్తత

### గుడిసెలు వేసుకుంటున్న నవోదయ కాలనీవాసులు



ఖమ్మం రూరల్: ఖమ్మం నగరంలో ఖాళీ స్థలాల విషయంపై పేదలకు పోలీసులకు మధ్య ఉద్రిక్తత ఏర్పడింది. నగర శివారులోని అర్బన్ రెవెన్యూ పరిధిలో గల భూదాన్ భూమి కొంతకాలంగా ఖాళీగా ఉండటంతో సుమారు మూడువేల మంది పేదలు వచ్చి ఆపుకున్నారు. గుడిసెలు నిర్మించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు అర్బన్ ఎమ్మార్వో సౌమ్య సంఘన వద్దకు చేరుకొని,పోలీసుల సహకారం తో గుడిసెలు కూల్చివేశారు. ఈ క్రమంలో పలువురు స్థానికులు భూమిని అడ్డుకునెందుకు మీరెవరు అని అడ్డుకుంటున్నారు. మాకు ఇల్లు కట్టుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ధర్నా చేశారు. దింతో పోలీసులకు స్థానిక ప్రజలకు మధ్య ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది భారీ స్థాయిలో స్థలాల ఆక్రమించడంతో సుమారు 2000 మంది పోలీసులకు చేరుకొని వేసిన షెడ్లను కూల్ చేస్తున్నారు. ఇక్కడ స్థలాలు నిర్మించుకునేందుకు పలువురు దళారులకు నగల చెల్లించామని స్థానికులు బోరుణ విలపిస్తున్నారు. పులి లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే తమకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.





## కల్లూరి హరిక్రిష్ణకు నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించి శాసనసభకు పంపాలి

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ నాయకుల మద్దతు.

మెదక్ (వాయిస్ టుడే) : మెదక్ జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, మంత్రి కేటీఆర్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెదక్ ఎమ్మెల్యే పద్మదేవెంధర్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశీస్సులతో ప్రజాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బిఆర్ఎస్ పార్టీ లో కీలక నేతగా పనిచేస్తున్నా మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు శివంపేట్ ఎంపీపి కల్లూరి హరిక్రిష్ణ కు నర్సాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ కేటాయించి శాసనసభకు పంపాలి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన బీసీ సంక్షేమ సంఘం రాజకీయ ప్లీనరీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రజా ప్రతినిధులు , ఎంపిటిసి లు సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కీలక నేతలు కొన్ని వేల సంఖ్య బీసీ సంక్షేమ నాయకుల మద్యన బిసి ప్రజా ప్రతినిధుల మద్దతు తెలిపారు. వారి వెంబడి మెదక్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెట్టు గంగారం, ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లిఖార్జున్ గౌడ్, ప్రాధన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ కుమార్, టైలర్ నాగరాజు, క్రిష్ణా,బాలేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు

### మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక( వాయిస్ టుడే) న్యూస్ జులై 15, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ యువతీ యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సిద్దిపేట RTA కార్యాలయంలో 180 మందికి లెర్నింగ్ లైసెన్స్ పత్రాలను అందజేశారు %దీ=హాం% వాస్తవ ప్రధాన కార్యదర్శి చేపూరి శేఖర్ గౌడ్, RTA మెంబర్ ఈర్షద్ హుస్సేన్ దుబ్బాక BRS పార్టీ యూత్ ఇన్చార్జ్ అంబటి జగన్ గౌడ్, దుబ్బాక BRS పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మర్కంటి నవీన్, తొగుట మండల BRSV అధ్యక్షులు నంట పరమేశ్వర్ రెడ్డి, దుబ్బాక టౌన్ %దీ=హాం% ఉపాధ్యక్షులు దిలీప్ రెడ్డి, అంబటి రఘువరన్ గౌడ్, తోట మండల యూత్ ప్రధాన కార్యదర్శి కొమ్ము రాజశేఖర్, మిరుదొడ్డి మండల్ కో ఆప్షన్ నెంబర్ హైమద్ గారు కలిసి అందజేశారు.



## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మరియు ప్రత్యేక పూజల్లో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 15, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో గౌరవ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పెద్దమ్మ దేవాలయంలో మరియు రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని గ్రామంలో ర్యాలీగా వెళ్తూ ప్రతి అయ్యా అవ్వ ను పలకరిస్తూ వారి బాగోగులను తెలుసుకుంటూ నేనున్నానని ధైర్యంగా ఉండాలని చెబుతూ గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, గారి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొనడం జరిగింది. కార్యకర్తల మనోభావాలను తెలుసుకొని వారి మనోభావాలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సర్పంచ్ కార్యకర్తలు ప్రజలు ప్రతినిధులు కలసి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారి కి ఇదివరకే నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదములు అని తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగింది కీర్తి కార్యక్రమంలో జడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ %జ౧%, జ్యోతి కృష్ణ, %ూూజూ% చైర్మన్ షేర్ల కైలాస్, ఎంపీటీసీ స్థానిక సర్పంచ్ రాజిరెడ్డి ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత విద్య కై దరఖాస్తు గడువు తేదీ పెంపు

### ఎమిలి పాఠశాల కరస్పాండెంట్ గోపీనాథ్



అశ్వాపురం, జూలై 15:(వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని ఎమిలీ పబ్లిక్ పాఠశాల నందు వితంతువు, ఒంటరి మహిళ, ఎవరి సంరక్షణలోనైనా పెరిగే పిల్లలకు ఉచిత విద్యను అందించే దరఖాస్తు గడువు తేదీని ఈనెల 25 వరకు పెంచుతున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ ఒక ప్రకటన లో తెలిపారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆగస్టు 2 వ తేదీన పరీక్ష నిర్వహిస్తామని ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష నిర్వహణ తేదీల్లో మార్పు ఉండదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు మరుసటి రోజు నుంచి తరగతులకు అనుమతిస్తామని తెలియజేశారు.

# యూనిఫామ్ సివిల్ కోడ్‌తో దేశంలో ఒకే చట్టం

**మతాలకు సంబంధం లేకుండా ప్రజలందరికి సమాన హక్కులు ,ఒకే చట్టం.**

**యు సి సి ఆవశ్యకత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలి.**

**ప్రముఖ అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు సిఏ గిరిధర్ మామిడి వ్యాఖ్యలు ...**




కరీంనగర్ టౌన్, జూలై 5 ( వాయిస్ టుడే): యూనిఫాం సివిల్ కోడ్ వస్తే దేశంలో ఒకే చట్టం అమలవుతుందని, ప్రజల వ్యక్తి గత వ్యవహారాలైన పెళ్ళి, విడాకులు, అస్థి పంపకాలు, దత్తత. వంటి అంశాల్లో మతానికి సంబందం లేకుండ, ప్రజలందరికి సమాన హక్కులు, ఒకే విధమైన చట్టాన్ని తీసుకురావడమే యూనిఫాం సివిల్ కోడ్ అని ప్రముఖ అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు సి ఏ గిరిధర్ మామిడి తెలిపారు. ప్రజ్ఞ భారతి , తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్లో ఉమ్మడి పౌరస్మృతి పై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్త గా హాజరైన సిఏ గిరిధర్ మామిడి మాట్లాడుతూ భారత దేశంలో ప్రస్తుతం మతం ఆధారంగా వ్యక్తిగత చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. వాటన్నింటినీ తొలగించి వాటి స్థానంలో ఒకే ఒక్క చట్టాన్ని తీసుకురావడమే యు సీ సీ అన్నారు. బిన్న మతాలు, ఆచారాలకు నిలువు అయిన దేశంలో యు సి సి వంటి చట్టాల అమలు అసాధ్యమని , ఆ ఒకవేళ అమలు చేసిన ప్రజల మత స్వేచ్ఛపై భారీ ప్రభావం పడుతుందని అనేకమంది విమర్శకులు వాదిస్తున్నారని , దేశంలో మతానికి ఉన్న ప్రత్యేక హక్కులు బలహీనపడే ప్రమాదం ఉందని కొంతమంది ఆందోళన చెందుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాజ్యాంగాన్ని రచించిన వారు ఆర్టికల్ 44 లో ఈ ఉమ్మడి పౌరస్మృతి ప్రస్తావించారని, దేశ ప్రజల ఉమ్మడి పౌరస్మృతి కోసం ప్రభుత్వం ప్రయత్నించాలని పేర్కొని, యూసీసీని అమలు చేసే విషయం లో ప్రభుత్వానికే స్వేచ్ఛనిచ్చారని తెలిపారు. వాస్తవానికి యూనిఫామ్ సివిల్ కోడ్ పై గతంలో అనేక చర్చలు జరిగాయన్నారు. యూసీసీ ఆవశ్యకత ను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా చెప్పారు. ఇట్టి చర్చ కార్యక్రమంలో ప్రజ్ఞా భారతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీఏ,డి. నిరంజనాచారి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎల్ రాజ భాస్కర్ రెడ్డి, పూర్వ ప్రధాన కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ , తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ ఈ విధంగా సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కట్ట రాజేశ్వర్ ,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పొలస రామ్ కిరణ్, ప్రజ్ఞాభారతి బాధ్యులు మండల నగేష్ రెడ్డి, గన్నమనేని రంగారావు, గాజుల రవీందర్ , దేశిని శ్రీనివాస్, వెచ్చ మురళి పాల్గొన్నారు.